# అశ్వారావుపేట 'మద్యం' మాయాజాలం

- మల్లయ్యగూడెంలో లక్షల 'పాటలు'.. సామాన్యుడి జేబుకు చిల్లులు
- లక్షల వేలం అడ్డగోలు ధరలు, మల్లాయిగూడెంలో సాగుతున్న పాటలపర్వం
- నిబంధనలు బలి, బెల్టులదే హవా, వ్యవస్థను వెక్కిరిస్తున్న అక్రమ మద్యం దందా
- 30 రూపాయలు అదనం,సామాన్యుడి పై బాదుడు, లక్షల పోసిపాడుకుంటున్నాం,,వసూలు చేయక తప్పదు ప్రియమైన నిర్వాహకులు
- సౌకర్యాలు సున్నా, అవస్థలు పడుతున్న మద్యంప్రియులు, కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా లేని దుస్థితి
- సీసీ కెమెరాలు ఏవి? భద్రత ఎవరికి? అల్లర్లు జరిగితే అడిగే నాధుడే లేడు,ఎక్సైజ్ శాఖ మామళ్ల నిద్ర
- వైన్ షాపుల నుండి బిల్టులకు దొడ్డిదారుల్లో సక్రమ సరఫరా
- పాలకులు మారినా మారని తీరు
- ఖమ్మం భద్రాద్రి జిల్లాలో హద్దు అదుపు లేని మద్యం అక్రమాలు
- పోలీసు స్టేషన్ దాకా వెళ్లని గొడవలు సెటిల్మెంట్ నీడలో సాగుతున్న అరాచకాలు



నవతరం ప్రతినిధి: అశ్వరావుపేట మండలం ప్రభాకర్ ప్రభుత్వ రికార్డుల్లో అక్కడ వైన్ షాపు లేదు.. కానీ వీధి వీధినా మద్యం ఏరులై పారుతోంది. అది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మల్లాయిగూడెం గ్రామం. ఇక్కడ నిబంధనలు 'బలి' అవుతుంటే, 'బెల్టు' రాయుళ్లు మాత్రం లక్షల్లో లాభాలు గడిస్తున్నారు.

లక్షల వేలం.. ధరల బాదుడు:
మల్లాయిగూడెం లాంటి చిన్న గ్రామాల్లో కూడా మద్యం విక్రయాల కోసం జరిగే అంతర్గత వేలం పాటలు వింటే ఆశ్చర్యం కలగక మానదు.

భారీ ధరలు: ఒక్కో గ్రామంలో బెల్టు షాపుల నిర్వహణ కోసం సంవత్సరానికి 6 లక్షల నుండి 15 లక్షల రూపాయల వరకు వేలం పాడుకుంటున్నారంటే ఇక్కడ మద్యం వ్యాపారం ఎంత జోరుగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.

జేబుకు చిల్లు: వేలంలో పెట్టిన పెట్టుబడిని తిరిగి రాబట్టుకోవడానికి, నిర్వహకులు సిండికేట్‌గా మారి సాధారణ ధరల కంటే ?20 నుండి ?30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. "అదేమిటి?" అని ప్రశ్నిస్తే.. "మేము లక్షలు పోసి పాట పాడుకున్నాం.. ఆ మాత్రం సంపాదించుకోకపోతే ఎలా?" అంటూ ఎదురుదాడికి దిగడం ఇక్కడ పరిపాటిగా మారింది.

కౌంటర్ లేదు.. సెట్టింగ్ లేదు.. కనీస మర్యాద లేదు: వేలం పాటల్లో లక్షలు పోస్తున్న నిర్వహకులు, మద్యం ప్రియులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో మాత్రం విఫలమవుతున్నారు.

దుస్థితి: తాగడానికి కనీసం ఒక కుర్చీ గానీ, కౌంటర్ గానీ ఉండదు. మందును ఎక్కడ పడితే అక్కడ, బహిరంగ ప్రదేశాల్లో సేవించాల్సి వస్తోంది.

భద్రత సున్నా: గొడవలు జరిగినా చూసే నాథుడు లేడు. కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమంటే, ఆ ధ్యాసే ఉండదు. గొడవలు జరిగినా వైన్ షాపుల వెనుక ఉండే 'పెద్దలు' పోలీసుల దాకా వెళ్లకుండా సర్దుబాటు చేసేస్తున్నారు.

ఎక్సైజ్ శాఖ 'నిమ్మకు నీరెత్తినట్లు'..
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మద్యం సరఫరాపై ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖకు పట్టు తప్పిందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

"వైన్ షాపుల నుండి అక్రమంగా బెల్టు షాపులకు మద్యం చేరుతోంది. ప్రభుత్వాలు మారినా, అధికారులు తీరు మార్చుకోకపోవడం శోచనీయం."

వ్యవస్థను వెక్కిరిస్తున్న 'బెల్టు' సామ్రాజ్యం
చట్టం ప్రకారం బెల్టు షాపులు నిషేధం. కానీ ఇక్కడ బహిరంగంగా వేలం పాటలు సాగుతున్నాయి, ధరలు ఇష్టారాజ్యంగా పెరుగుతున్నాయి.

అధికారుల బాధ్యత: గ్రామాల్లో లక్షల రూపాయల వేలం పాటలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖకు తెలియదా?

ప్రజల ప్రశ్న: ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేస్తూ, కనీస సౌకర్యాలు లేని ఈ 'దొడ్డిదారి' విక్రయాలను కట్టడి చేయడం ఎవరి తరం?

మల్లాయిగూడెంలో కనీసం సీసీ కెమెరాలైనా ఏర్పాటు చేసి, నిబంధనల ప్రకారం మద్యం విక్రయాలు జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఆదాయం మీద ఉన్న










శ్రద్ధ, సామాన్యుడి భద్రత మరియు చట్టబద్ధత మీద లేకపోవడం ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యానికి అద్దం



పడుతోంది.

ఎక్సైజ్ శాఖ ఇప్పటికైనా మేల్కొంటుందా? లేక ఈ 'లక్షల పాటల' అక్రమ దందా ఇలాగే కొనసాగుతుందా? వేచి చూడాల్సిందే,,

# అశ్వారావుపేట మున్సిపల్ కో-ఆప్షన్ ఎన్నిక

## - పోటీలో నలుగురు ఉన్నా ఎండీ గౌస్ వైపే మొగ్గు
## - 30 ఏళ్ల రాజకీయ విధేయతకు పట్టం కట్టాలని కార్యకర్తల డిమాండ్

నవతరం ప్రతినిధి: భద్రాద్రి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుని ఎంపిక ప్రక్రియ నియోజకవర్గంలో హీట్ పుట్టిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక పదవి కోసం ప్రస్తుతం నలుగురు ఆశావహులు గట్టిగా పోటీ పడుతున్నట్లు సమాచారం. అయితే, మెజారిటీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజల మద్దతు మాత్రం సీనియర్ నాయకుడు ఎండీ గౌస్ వైపే కనిపిస్తోంది.

### మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం

ఎండీ గౌస్ గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా ఎక్కడా వెనకడుగు వేయకుండా నిబద్ధతతో పనిచేశారు. వృత్తిరీత్యా ఆర్ఎంపీ డాక్టర్ అయిన ఆయన, సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ 'ప్రజల మనిషి'గా గుర్తింపు పొందారు.

### ముఖ్య నేతల నమ్మిన బంటు

రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతలైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌లకు గౌస్ అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు. అలాగే అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు అండగా ఉంటూ, నియోజకవర్గంలో పార్టీ విజయాల్లో కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో, నమ్మిన బంటుగా ఉన్న గౌస్ కు ఈ పదవిని కట్టబెట్టడం ద్వారా పార్టీ పట్ల విధేయతను గౌరవించినట్లు అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### అర్హత ఉన్న నాయకుడికే అవకాశం ఇవ్వాలి


పోటీలో నలుగురు ఉన్నప్పటికీ, నియోజకవర్గ పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న ఎండీ గౌస్ వైపే అటు అధిష్టానం, ఇటు మండల ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మున్సిపల్ అభివృద్ధిలో ఆయన అనుభవం ఎంతో దోహదపడుతుందని, అందుకే ఆయననే కో-ఆప్షన్ సభ్యుడిగా ఎంపిక చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.



# సింగర్ మంగ్లీపై క్రిమినల్ కేసు..

**డైరెక్టర్ వేణు ఉడుగుల పేరు కూడా!**

హైదరాబాద్, నవతరం: తెలుగు రాష్ట్రాల్లో తన జానపద, సినీ గీతాలతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ప్రముఖ గాయని మంగ్లీ తీవ్రమైన ఆరోపణలతో చిక్కుల్లో పడ్డారు. పెట్టుబడుల పేరుతో మోసం చేయడమే కాకుండా బాధితుల తరపున ప్రశ్నించిన న్యాయవాదిని చంపేస్తామని బెదిరించారనే ఆరోపణలపై పంజాగుట్ట పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో మంగ్లీతో పాటు ఆమె సోదరుడు శివ, 'విరాటపర్వం' ఫేమ్ డైరెక్టర్ వేణు ఉడుగుల పేర్లు కూడా ఉండటం సినీ వర్గాల్లో కలకలం రేపుతోంది.పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. మంగ్లీ, ఆమె సోదరుడు శివ మరికొంతమందితో కలిసి ఒక బృందంగా ఏర్పడ్డారు. వ్యాపారాల్లో పెట్టుబడులు పెడితే అతి తక్కువ కాలంలోనే అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి సుమారు 100 మంది నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. అయితే, నెలలు గడుస్తున్నా బాధితులకు ఎలాంటి లాభాలు గానీ, కనీసం అసలు డబ్బు గానీ తిరిగి చెల్లించలేదు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు న్యాయం కోసం న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు.బాధితుల తరపున రంగంలోకి దిగిన న్యాయవాది సుబ్బారావు, చెల్లించాల్సిన డబ్బుల గురించి మంగ్లీ బృందాన్ని నిలదీశారు. ఈ క్రమంలోనే తనకు తీవ్రమైన బెదిరింపులు ఎదురయ్యాయని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సింగర్ మంగ్లీ, ఆమె సోదరుడు శివ, దర్శకుడు వేణు ఉడుగుల తనకు



ఫోన్ చేసి తీవ్రస్థాయిలో హెచ్చరించారని తెలిపారు. "యాక్సిడెంట్ చేయించి చంపేస్తాం" అంటూ వారు తనను బెదిరించారని, వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.న్యాయవాది సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన పంజాగుట్ట పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టారు. ఆరోపణలకు బలం చేకూర్చే ఆధారాలు లభించడంతో మంగ్లీ, శివ, వేణు ఉడుగులతో పాటు మరికొందరిపై చీటింగ్, బెదిరింపుల కింద వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వరుస అవకాశాలతో కెరీర్‌లో ఉన్నత స్థాయిలో ఉన్న మంగ్లీపై ఇలాంటి క్రిమినల్ ఆరోపణలు రావడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసులో పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలికితీస్తామని పోలీసులు వెల్లడించారు.

